ఇటీవల సోవియటు ప్రభుత్వమువారు సైన్సు అకాడమీలో గొప్పగొప్పవిద్యావంతులను ఒకకమిటీగా నియోజించిరి వారు అనేక సంవత్సరములు వివిధదేశభాషలను, లిపిపద్ధతులను పరిశీలించి అన్నిటికంటె సులువైనక్రొత్త లిపి రష్యాదేశపుప్రతిభాషకును ఏర్పాటుచేసిరి ఈఅక్షరసమామ్నాయములన్నియు లాటినులిపిపద్ధతిపై ఆధారపడియున్నవి ఇప్పుడు మొత్తముమీద ౨౫౦౦౦౦౦౦ మందితమతమభాషలను వ్రాయుటకు లాటిను వ్రాతపద్ధతిని ఉపయోగించుచున్నారు మధ్యఆసియావాసులు, తార్తారులు, తుర్కీవారు చిరకాలముక్రిందటనే ప్రాతకాలపు అరబ్బీవ్రాతపద్ధతిని మరచిపోయి లాటినుపద్ధతివాడుచు ముద్రణసౌకర్యముల అభివృద్ధిచే పొందదగినలాభముల నన్నిటిని అనుభవించుచున్నారు కాని భారతదేశములో మనము హిందీని, ఉర్దూను వాడుటకు ఏలిపిని ఉపయోగింపవలెనా అని ఇంకను గుద్దులాడుకొనుచున్నాము

కూలిబిల్లు ఆమోదింపబడుట

శ్రీ౨వ తారీఖు తేదినాడు ప్రశ్న లతరువాత అధ్యక్షులవారు కాంగ్రెసుజూబిలీలో పాల్గొనరాదని కొన్ని స్థానికసంస్థలకు రాష్ట్రీయ ప్రభుత్వములుఉత్తరువిచ్చినందుకు ప్రభుత్వము నధిక్షేపించు ప్రతిపాదనను, కాకోరీఖైదీగానున్న జోగేశచెటర్జీకోరికలను తీర్చక, అతడు ఉపవాసము చేయుచున్నను ఊరక చూచుచున్నందుకు ప్రభుత్వము నధిక్షేపించు ప్రతిపాదనకును వైస్రాయిగారు అనుమతి నీయనట్లు తెల్పిరి.

జనవరి ౨౧వ తేదినాడు జార్జిచక్రవర్తి శవమును సమాధిలో పూడ్చిపెట్టు రోజునాడు వ్యాపారము మున్నగు కార్యక్రమములను కూడ జరుగనీయకుండ ఆజ్ఞయొసంగి దానివలన నష్టము కలుగునని బ్రిటిషు ప్రభుత్వమునకు తెలియజేయనందుకు ఇండియా ప్రభుత్వమును అధిక్షేపించు ప్రతిపాదనను ఒక సభ్యుడు తేగా అధ్యక్షుడు దాని కనుమతినీయలేదు జనవరి ౨౮వ తేది హిందువులకు వసంతపంచమియు, సరస్వతీపూజయు ఉండెననియు, పైజెప్పినహర్తాలు నిర్బంధముచే వాటికెంతో ఆటంకము గలిగెననియు సభ్యుని ఆక్షేపణ

కూలిబిల్లు


తర్వాత ప్రభుత్వమువారు ప్రవేశపెట్టినకూలిబిల్లుపై చర్చ ప్రారంభించబడెను కార్మికవిషయములలో నిపుణులగు జోషి, గిరిగార్లకు ఈ చర్చ మంచి అవకాశమిచ్చెను కాని విచారించవలసిన దేమనగా జోషిగారి సవరణలు చాల భాగము విడిపోయెను ఈబిల్లు కార్మికులకు కూలి మున్నగు ప్రతిఫలము చెల్లించుటలో ధనవంతులగు యజమానులవలన గొప్పలన్యాయములు జరుగకుండునట్లు చేయుటకై ఉద్దేశించబడినది తుదకు ఈబిల్లు రెండు శాసనసభలచేతను ఆమోదించబడెను

క్రొత్త రాజ్యాంగములో బరారుస్థితి

మధ్యరాష్ట్రపు గవర్నరుగారి సలహా

మధ్యరాష్ట్ర శాసనసభ, ఆరాష్ట్ర ప్రభుత్వమువారు జరుగనున్న సంవత్సరమునకై కోరిన ఖర్చులను మంజూరుచేయు విషయమై ఆలోచించుటకు సమావేశమైనపుడు, మొదటరోజు ఆరాష్ట్రపు గవర్నరుఅగు సర్ హైడ్ గోవెన్ గారు ఉపన్యసించిరి. అందు క్రొత్త భారత రాజ్యాంగమునుగూర్చి చెప్పుచు, ఆరాజ్యాంగములో బరారుస్థితినిగూర్చి కొన్ని సలహాల నొసంగిరి.

"మనమందరమును ఒక అంశమును జ్ఞప్తియుంచుకొనవలసి యున్నది క్రొత్త రాజ్యాంగములో మధ్యరాష్ట్రమున్ను, బరారున్నకలిసి ఒక రాష్ట్రముగా వ్యవహరించబడును. వాటి రెండింటికికలిసి ఒకటే శాసనసభ యుండును ఆశాసనసభ రాష్ట్ర పరిపాలనా వ్యవహారముల నన్నింటిని విచారించుచుండును రాష్ట్రము యొక్క రెండు భాగములును ఏకాభిప్రాయమున కంగీకరించుచో మందు మన భవిష్యత్తు చాల సంపద్యుక్తమైనదిగనుండగలదు అప్పుడు రెండుభాగములలోను పెద్దదై, జాతి, భాష, భూగోళస్థానములయందు బానితర్వాత పెద్దభాగమగు ప్రక్కభాగముతో బంధుత్వము గలదైన బరారు ప్రాముఖ్యము పొందగలదు అట్లుగాక ఏకాభిప్రాయమునకు అంగీకరించజాలనందుచే బైటివారే ఏదో ఒక పరిష్కారముచేసి వాటికెత్తులకు అంటగట్టవలసి వచ్చునో, అప్పుడు భవిష్యత్తు అంధకారమయము కాగలదని నేనుముఖప్రీతి వదలి చెప్పవలసియున్నది పోయిన౧౫ఏండ్లనుండి మనకేదేని పారమునొసగియున్నచో అదియిది–ఆర్థికవిషయములలో ఉభయపక్షములవారికిని సంతృప్తికరమగు పరిష్కారమును చేయుట మానవశక్తికి మించినపని అధికసంఖ్యాకులకో, అల్పసంఖ్యాకులకో, ఎవరికో ఒకరికి అతృప్తితప్పదు అల్ప సంఖ్యాకుల అతృప్తికంటె బాధాకరమైనదేదేని యున్నచో అది అధికసంఖ్యాకుల అతృప్తియే, ఈ విషయమును మనము మరువజాలము మన రాష్ట్రమందలి అన్ని భాగములును కలిసి ఒక మాట ప్రకారము పని జరుపుకొనజాలకపోయినచో మనకనిసాగుట దుస్తరమగును" అని గవర్నరుగారు చెప్పిరి



హైద్రాబాదు భగేలా ఒడంబడికల నియమావళి

రా ఇస్ఫందారు, ౧౩౪౯ ఫ సాలు మ.ఘ.ఎ. నిజాం ప్రభువు గారి అనుమతిని పొందినట్టి "హైద్రాబాదు భగేలా ఒడంబడికల నియమావళి యొక్క తెలుగు అనువాదమును క్రింద ప్రకటించుచున్నాము.

హైద్రాబాదు భగేలా నియమావళి

ఈరాష్ట్రములో కొన్ని విధములైన కూలిపనులను చేయుటకై ఏర్పరచుకొనబడు ఒడంబడికల విషయములో చెల్లుబడికాలము ఒకహద్దులో నుంచుటయు, ఒడంబడిక యొక్క షరతులను ఒకనియమమునకు లోబడునట్లు చేయుటయు ఏమాత్రము ఆలస్యములేక జరుగవలసిన అత్యావశ్యకము లగునటువంటి పరిస్థితులు ఉదయించినవి కనుక, మ.ఘ.వ నిజాం ప్రభువుగారు క్రిందివిధముగా ఆజ్ఞాపించుటకు అనుగ్రహించినారు:—

పేరు, చెల్లుచోటు

1. (౧) ఈనియమావళికి "హైద్రాబాదు భగేలా ఒడంబడికల నియమావళి ౧౩౪౯ ఫ" అని పేరు. ఇది జరీదాలో ప్రకటన అయిన తేది నుండి అమలుకు రావలెను. దీనికంటె మంచి అనుకూలమైన శాసనము శాసనసభచే చేయబడునాటివరకు ఈనియమావళి అమలులో నుండవలెను.

(౨) ఇది మ.ఘ.వ. నిజాంగారి రాజ్యమందు అంతటను చెల్లును.

2 ఈనియమావళిలో ఎక్కడగాని విషయమునకు లేక సందర్భమునకు విరుద్ధమైన దేమైన నుఉన్న నేతప్ప

(౧) "చేబదులు" అనగా చేబదులుగా నిచ్చినడబ్బుగాని లేక వస్తువులుగాని లేక రంధునుకలిపిగాని అగుమగును మరియు న్యాయాధిపతి అభిప్రాయములో ఏదేది చేబదులని ఎంచబడునో అట్టిదంతయు "చేబదులు" అనుపదముయొక్క అర్థములో చేరదగును.

(౨) "ఒడంబడువాడు" అనగా భగేలాఒడంబడికయొక్క ఒకపక్షమున చేరియుండి, తానుగాని, తనపోషణలోనుండు ఇతరుడెవడుగాని కూలిపని చేయవలసినట్లు ఒడంబడువాడుఅని అర్థము.

(౩) "భగేలా" అనగా భగేలాఒడంబడికలోని షరతుల ప్రకారము కూలిపని చేయవలసినవాడుఅని అర్థము.

(౪) [క] "భగేలా ఒడంబడిక" అనగా ఏఒడంబడిక వ్రాతదిగాని లేక నోటిమాటలచేమాత్రమే చేసికొనబడినదిగాని, లేక కొంత వ్రాతద కొంతనోటిమాటలచే మాత్రమే చేసికొనబడినదిగానిఅయి, కూలిపనికి ఈక్రిందివాటిలోఒకటిగాని, ఎక్కువగాని ప్రతిఫలముగాక లిగినట్టిది లేక చేరినట్టిది అగునో అట్టిఒడంబడిక అనిఅర్థమగును:—

అప్రతిఫలము లేకనగా, ఎవనికిగాని యిచ్చిన లేక యివ్వవలసిన చేబదులు, అట్టిచేబదులుపై వడ్డీ

[ఖ] మరియు ఈ "భగేలాఒడంబడిక" అనుదానియొక్క అర్థములో న్యాయాధిపతియొక్క అభిప్రాయములో పైదేఁ పైచెప్పినట్టి ఒడంబడికతో సమానమే అని తలంచబడునో అదంతయు చేరదగును.

[గ] కాని ఈక్రిందివి దానిఅర్థములో చేరజాలవు!

i స్వామర్థ్యము సంపాదించియున్న కూలిపనివాడు పనిచేయుటకై సాధించుకొనిన ఒడంబడిక:

ii ఈనియమావళి చెల్లునట్టి ప్రదేశమునకు వెలుపల పనిచేయుటకై సాధించుకొనినట్టిన ఒడంబడిక,

iii బండిని బండితోలువానిని ఇచ్చుటకై సాధించుకొనిన ఒడంబడిక.

(౫) "కూలిపని" యనగా వ్యవసాయ సంబంధమైన కూలిపనిఅని అర్థము. ఇందులో ఇంటిపనియు, ఇంటిలోగాని, వెలుపలగాని చేయు కూలిపనియు చేరగలవు.

ఒకపనుగడుప్రు

3. ఈనియమావళియొక్క ఆరంభకాలములో అమలులోనుండు ప్రతిభగేలాఒడంబడికవిషయములోను, ఈక్రింద చెప్పబడినవాటిలో ఏదిగాని, పూర్వము సంభవించి ఉండనివో, అట్టి ప్రారంభకాలమునుండి ఒకఏడు గడచిన తర్వాత, సంభవించినట్లే ఎంచబడవలెను.

[క] ఒడంబడిక ప్రకారము చేయవలసినంత కూలిపని తగినవిధమున చేయబడుట, మరియు కూలిపనిచేయుటగాని లేక భగేలాను ఇచ్చుటగాని వేటిచే నిర్బంధములయ్యెనో అవి ధులన్నియు నెరవేర్పబడుట.

[ఖ] చేబదులు, లేకఅసలు మరియు వడ్డీచెల్లించబడుట.

[గ] అప్పు మరియు అందుపై వడ్డీతీర్పబడుట.

4. (౧) i రెండు పక్షములవారును సాధించుకొన్న ఒడంబడికయొక్క షరతులన్నియు, అప్పటికి అమలులోనుండు చట్టములో చెప్పబడినప్రకారము సరిగా స్టాంపు అంటించబడిన ఒకవ్రాత పత్రములో స్పష్టముగా తెలియజేయబడియున్ననేగాని

ii చేబదులు నిచ్చువాడుగాని లేక అప్పుమొత్తమును వసూలుచేసికొనుహక్కుగలవాడుగాని అట్టిపత్రమును వ్రాయించుకొను సమయములో దానియొక్క ఒకప్రతిని ఒడంబడువానికి ఇచ్చియున్ననేగాని,

iii కూలిపని ఎంతకాలము చేయవలసియున్నదో ఆకాలము, స్పష్టముగ చెప్పబడియున్నను లేక తోచుచున్ననుసరే, ఒకసంవత్సరమునకు మించుచున్నను, లేక ఏప్రకారముగానైననేమి ఒకసంవత్సరమునకు మించేటట్లు ఉన్నను,

iv ఒడంబడికలో పూర్తిగాగాని లేక కొంతమేరకుగాని చేబదులుయొక్క, అప్పుయొక్క లేక వడ్డీయొక్క విషయమై బాకీపడియుండుస్థితి, కూలిచేయవలసిన కాలముముగియగానే ఆకొంతమాత్రము అంటియుండజాలదని దానిలో వ్రాసియున్ననేగాని

v న్యాయమైన కూలిగూటుకను, చేసిన కూలిపనికి మంచిన్యాయమైన ప్రతిఫలము అటును దానిలో చేర్చబడియున్ననేగాని

ఈనియమావళి ప్రారంభమైన తర్వాత చేసికొనబడిన భగేలా ఒడంబడిక ఏమాత్రముగాని చెల్లజాలదు

(౨) ఈ పర్వములో (౧)వ భాగములో (i) వ సూత్రమునుండి (v)వ సూత్రమువరకుగల ఏసూత్రముచేగాని చెల్లజాలనిదగు ఏభగేలా ఒడంబడికనుగాని "రిజిష్టరు" చేయుటకు అంగీకరించ కూడదు.

5. భగేలా ఒడంబడిక ప్రకారము రాబట్టుకొనదగియుండు వడ్డీరేటు నూటికి సంవత్సరమునకు ౬ను మించకూడదు

6. భగేలా ఒడంబడిక భగేలాయొక్కగాని, లేక ఒడంబడినవానియొక్కగాని మరణానంతరము చెల్లనేరదు, లేక అట్టి భగేలాగాని, ఒడంబడినవాడుగాని ఈ నియమావళియొక్క ప్రారంభమునందె మరణించినవాడైయున్నచో, అట్టి ప్రారంభసమయములో, భగేలా ఒడంబడికలోగాని, మరియే చట్టములోగాని ఇందుకు విరుద్ధమైనది ఏమిఉన్నను, కూలిపనిచేయవలసిన బాధ్యతగాని లేక అట్టి కూలిపనిని చేయకపోయినందుచే తగులు బాధ్యతగాని ఆ మరణించినవాని ఆస్తినిగాని లేక వారసులనుగాని బాధించజాలదు. మరియు అట్టి బాధ్యతను బలాత్కారముగా అంటగట్టుటకై ఏదావాగాని తేబడరాదు.

7. "హైదరాబాదు ఒడంబడిక శాసనము ౧౨౦ ౬ ఫ, ౧౩౧౬ సాలులో ఏమియున్నను సరే, ఏభగేలా ఒడంబడిక గాని ఈ నియమావళిలో 4 వ పర్వముచేగాని, మరి ఏఇతర విధముగాని చెల్లనిదిగానున్నప్పుడు, లేక 6 వ పర్వముచే చెల్లనిదైనప్పుడు ఒడంబడినవాడుపొందియున్న ఎట్టి లాభమునుగాని తిరిగి వసూలుచేసికొనుటకు లేక అట్టిలాభమునకు తగిన నష్టపరిహారమును పొందుటకు, లేదా, ముఖ్యముగా, ఆ ఒడంబడికలో ప్రతిఫలమైనట్టి లేక ప్రతిఫలభాగమైనట్టి ఏ చేబదులునుగాని, లేక అప్పునుగాని, లేక వడ్డీనిగాని తిరిగి వసూలుచేసికొనుటకు చేయబడు దావా చెల్లదు.

8. (౧) కూలి పనిచేయువలసినదైగాని, లేక భగేలా ఒడంబడికలో ప్రతిఫలమగు లేక ప్రతిఫలభాగమగు ఏ చేబదులుకొరకైగాని, అప్పుకొరకైగాని, లేక వడ్డీకొరకైగాని సదరు ఒడంబడికను ఒడంబడినవానిపైగాని భగేలాపైగాని ఈ పర్వములో చెప్పబడిన విధముగ తప్పనిసరిగా దావా చెల్లదు.

(౨) సక్రమమైన భగేలా ఒడంబడిక అమలునందున్న కాలములో భగేలా చేయుటకు ఒప్పుకొన్నకూలిపనిని ఎట్టి న్యాయమైన కారణముగాని లేకయే చేయ నిరాకరించినచో, లేక ఆ కూలి పనిని న్యాయముగా చేయవలసినంత శ్రద్ధతో చెయకున్నచో, అప్పుడు 5 వ పర్వములోని నియమములకులోబడి. 3వ పర్వము(క)లో నియమము తెల్లున్నను, ఆఒడంబడిక కాలము ముగిసినతర్వాత మూడు నెలలలోగా, పైచెప్పబడినట్లు చేయనిరాకరించబడిన లేక చేయబడని కూలిపనియొక్క విలువను రాబట్టుకొనుటకై ఒడంబడినవానిపై చేయబడినదావా చెల్లును కాని అట్టి దావాలో చేబదులుగనిచ్చిన అసలు నాటికి సంవత్సరమునకు ౬ వంతునకంటె ఎక్కువగాని రేటు ప్రకారము కట్టినవడ్డీతో సహా కలిసి అగు మొత్తమునకుమించిన మొత్తమునకై డిక్రీ ఇవ్వరాదు.

9 ఈ నియమావళిలో 4 వ పర్వముయొక్కయు, 6 వ పర్వముయొక్కయు నియమములు తప్పక నమ్మకముగా అమలు జరుగుటకై ఎక్కువ ఖర్చు తగులక, త్వరగా క్రియజరుగు ఒకమార్గమును ఏర్పరచుటకై ఆజ్ఞాపించుటవీమనగా, ఏభగేలాగాని తన కష్టముల నివారణకై తానుండు డివిజను అధికారియగుదువ్వం తాలూక్దారుకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును. దువ్వం తాలూక్దారు ఉభయపక్షములవారి వాదములను విన్న తర్వాత ఆఒడంబడిక 4 వ పర్వమునుబట్టిగాని, లేక 6 వ పర్వమునుబట్టిగాని చెల్లజాలదని తృప్తిజెందినచో, ఆ విధముగా ఆజ్ఞ చేయవచ్చును, అప్పుడు ఆ ఆజ్ఞ 8 వ పర్వము ప్రకారము ఇవ్వబడిన డిక్రీచే సవరించబడిననే తప్ప, సదరు ఒడంబడికకు సక్రమమైన అంత్యసంస్కారమగును.

10. ఈ నియమావళిలోని నియమముల నమలు జరుపుటకై ప్రభుత్వమువారు నిబంధనలు చేయవచ్చును.

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

ప్రకటన

1936 ఏప్రిలు నెల 1 వ తేది నుంచి పెద్దలైను లోకల్ సర్వీసు ఆపివేయుట

1936 ఏప్రిలు 1వ తేది నుంచి పెద్దలైనులో సికిందరాబాదు, హైదరాబాదు బి జి (నాంపల్లి) స్టేషనులమధ్య సుబర్బను బండ్లు ఆపివేయబడును. సుబర్బను స్టేషనులగు జేమ్సుస్ట్రీటు, బేగంపేట గేటు, హుస్సేనుసాగరు జంక్షను ఖైరతాబాదు స్టేషనులు శాశ్వతముగా మూసివేయబడును. ఈ స్టేషనుల, ఉపయోగించుచుండిన ప్రయాణీకులకొరకు హైదరాబాదు బి జి [నాంపల్లి], సికింద్రాబాదులమధ్య బేగంపేటమీదుగా ఒక రైల్వేబస్ సర్వీసు ప్రారంభింపబడును ఇప్పుడు సుబర్బను రైలు సర్వీసును ఉపయోగించు ప్రయాణీకులను తీసికొని పోవుటకొరకు, హైదరాబాదు బి జి [నాంపల్లి], సికిందరాబాదులమధ్య నేరుగా పోవు బస్సు సర్వీసులో మరికొన్ని బస్సులు చేర్చబడును

2 అదే తేదినుంచి ఈసుబర్బను స్టేషనులనుండిగాని, స్టేషనులకుగాని టిక్కెట్లు యివ్వబడవు పెద్దలైనుపై సీజనుటిక్కెట్లు హాయిదరాబాదు బి జి [నాంపల్లి], సికిందరాబాదులమధ్య నడచు మెయిన్ లైను బండ్లను ఉపయోగించు ప్రయాణీకులకు మాత్రము యివ్వబడును.

3 హాయిదరాబాదు బి. జి [నాంపల్లి] నుండి సికిందరాబాదు మీదుగా చిన్నలైనులోని సుబర్బను స్టేషనుకుగాని లేక చిన్నలైనులోని సుబర్బను స్టేషనునుండియైన హాయిదరాబాదు బి జి (నాంపల్లి) కి గాని సీజను టిక్కెట్లు యివ్వబడుచునేయుండును. ఇకముందు ఈప్రయాణికులు పెద్దలైనుమీద మెయిను లైను బండ్లలోను చిన్నలైనమీద సుబర్బను సర్వీసులోను ప్రయాణము చేయవచ్చును.

4. సికిందరాబాదుహాయిదరాబాదు బి. జి [నాంపల్లి]ల మధ్య పై తేదీకి పిమ్మట ఉపయోగించు సీజనుటిక్కెట్లు యిచ్చినట్లయితే దానిని కొనువాడు సుబర్బను బండ్లేమియు వుండవనియు, సాధారణముగు మెయిన్ బండ్లకే ఈ టిక్కెట్లు ఉపయోగించునటయు తనకు తెలియునని ఒకవాగ్దానపత్రము (అంగీకారపత్రము) వ్రాసి దస్తఖతు చేయవలెను.

సికింద్రాబాదు } శ్రీవు కమర్షియల్ మేనేజరు మరియు
23 11-1935 } శ్రీవు ట్రాన్స్పోర్టేషన్ సూపరింటెండెంటు [ఆజ్ఞ]

చు భారతీయులు తక్షేపించమనో అమీరేమి తెలియజేసినట్లు కాదనటానికి అనితక్షణదయుగా మనన్నారు. ఫ్రాన్స్ రాజ్యాంగశాసనము క్రింద ఇట్టినిరంకుశత్వమునకు అవకాశము లేకుండ సైనిక కార్యనిర్వాహక మంత్రియు ఒక భారతీయమంత్రి కావలెను. నమగ ఇదున. అట్టి ఏర్పాటుచేసినప్పుడే ప్రసాది చేసినట్లు రక్షకమిటీ ఏర్పాటు ఉంచగలదు అని ఆసభలీగారు చెప్పిరి.

ప్రభుత్వపక్షమున టోటెన్హాంగారు జవాబిచ్చిరి. ప్రభుత్వమువారు ఇట్టితీర్మానము నంగీకరించజాలరనిరి. అసెంబ్లీయొక్క గతసమావేశములో సర్వసైన్యాధిపతి సర్ ఫిలిప్ చెట్‌వుడ్ గారును తానును వాగ్దానమిచ్చినదానికంటె ఈతీర్మానమెక్కువకోరుచున్నదనిరి.

కంపెనీ రైల్వేలను కొనుట

తర్వాత ఒకసభ్యుడు ఇండియాప్రభుత్వమువారు యం యస్. యం. రైల్వేను బి. యన్. రైల్వేను కొనవలసినదను తీర్మానము ప్రతిపాదించిరి. దానిపై ఎక్కువ ఉపన్యాసములు లేకయే ఆనాటిసభముగిసెను.

ఇటలీ బహిష్కారశాసనము

ఈ రోజు ప్రశ్నల తర్వాత అర్ధక సభ్యుడు ఇటలీపై నిషేధచర్య పందర్భములో శ్రీ శ్రీ ప్రాయిగారు చేసిన అర్డినెన్సును శాసనము చేయుట కొఱకు బిల్లును తెచ్చిరి. ఇటలీ అబిసీనియాలయుద్ధము ఇప్పట్లో ముగియునట్లు లేదు గనుకను, ఆర్డినెన్సు జీవితము ౧౯౩౬ సంవత్సరము ౧౯౩౬ నుండి ఆరునెలలు కాగానే చెల్లదు గనుకను అది శాసనమగుట అవసరమనిరి. యుద్ధము ముగిసినతో వెంటనే గజెటులో తెలిపి ఆ శాసనమును రద్దుచేయుట కధికారము శ్రీశ్రీ ప్రాయిగారికి ఇవ్వబడుచున్నది.

ప్రశ్నల సమయములో తెలుపబడిన సమాధానములలో అంతగొప్ప ముఖ్యమైనవి ఏవియు లేవు. గమనించదగినవాటినిటచేర్చుచున్నాము. రాబోవు జూలైలోగాని ఆగస్టులోగాని ట్రాన్స్‌పోర్టు అడ్వైజరీ కౌన్సిలు సమావేశము జరుగనున్నది. అందు రైల్వేలకును రోడ్డు ప్రయాణములకును గల పోటీని మాన్పుటకు మార్గము నాలోచించబడును.

యుక్తి

(౧౧) (బ్రిటిషు దేశము మనదేశమునకు అమ్ము వస్తువులు అమ్మనవసరము కొనువాటికంటె ఎక్కువ. ఇదిగమనించినాడు "భారతవాణిజ్యసంఘము"యొక్క అధ్యక్షుడు. కత్తి జూలైలో ఒకసూచన చేసినారు. మన దేశముయొక్క ఎగుమతులుగాని, దిగుమతులుగాని సైన్యములేనిది జరుగకుండునట్లు ఒక ఏర్పాటు చేయుట మంచిదని సూచించినారు. ఆ సైన్యము మనదేశమునుండి ఎక్కువగా కొను దేశములలోనే జరుగు ఎగుమతి దిగుమతుల కీయబడవలెనని యభిప్రాయముండవలెనినారు. ఆవిషయమై ప్రభుత్వమువారు ఆలోచించరా అని ఒక సభ్యుడు ప్రశ్నింపగా జాఫరుల్లాగారు దానివల్ల భారతీయులకే నష్టమని చెప్పిరి.

అసెంబ్లీ ముచ్చట్లు

౧౨ వ పేజి తరువాయి

(౩) తర్వాత ఏడ కంపెనీవారు, అప్రెంటిసులుగా చేర్చుకొని శిక్షణ మొసంగిన భారతీయులందరకిని ఉద్యోగమొసగవలెననియు, అట్లుచేయని కంపెనీలకు ఇండియా ప్రభుత్వము వారి రైల్వేసౌకర్యములనుగాని కల్పించరాదనియు ఒక సభ్యుడు ప్రశ్నద్వారా సూచించెను. ఆ సూచన నామోదించినచో ఏడ కంపెనీలు ఎక్కువమంది భారతీయులకు శిక్షణమొసగుటయే మానుకొనునని ప్రభుత్వసభ్యుడు సూచించెను.

(౪) తాటిబెల్లముపై పన్ను వేయవలసినదని ఒక సభ్యుడు సూచించెను. దానివల్ల ఆ పరిశ్రమకే నష్టము కలుగుననియు, ౧౯౩౪లో ఎంత తాటిబెల్లము తయారైనదియు అంకెలు పూర్తిగా తెలిసిన తర్వాత ఆ విషయం పునర్విమర్శన చేయబడుననియు ప్రభుత్వ సభ్యుడు చెప్పెను.

(౫) ఇంకొక సభ్యుడు మన దేశములో నిగాకుమారుల్క ...తయు జపానువారివలనను పోవుచున్నదను భయమును సూచించి, జపానుగాజు దిగుమతులపై పన్ను హెచ్చించవలసినదనిరి. ప్రభుత్వసభ్యుడు వస్తువులలో అంతఘోరమేమియు లేదని చెప్పెను. భారతదేశములో గాజుపరిశ్రమను బాగు చేయుటకై "పారిశ్రామికప్రకటన, పరిశోధనసంఘము" యొక్క సలహాసంఘమువారు గాజుపరిశ్రమ సంబంధపరిశోధన విషయమై ఆలోచించుచున్నారనిరి.

ప్రభుత్వపక్షములకును, గవర్నర్ జనరల్ ఇన్ కౌన్సిల్‌కును సంబంధించిన విషయములో అసెంబ్లీకి అధికారము లేదని మెట్కాఫ్ గారు (ప్రభుత్వపక్షమున) ఆక్షేపించిరి. శాంతసింగుగారు అతడిప్పుడు సంస్థానప్రభువు కాడని ఆక్షేపించెను. దానిపై అధ్యక్షుడు సత్యమూర్తి ప్రశ్న సక్రమమైనదేఅని నిర్ణయించెను ఇంతలో మహమ్మద్ యామీన్ గారు "అమహారాజా కాంగ్రెసు వారికేమైన ముడుపుసమర్పించుకొనెనా?" అని అడిగెను. అధ్యక్షులవారు అడ్డమువచ్చి అప్రశ్నకిప్పుడు తావులేదని చెప్పిరి. మెట్కాఫ్ గారు ఇదేసందర్భమున అడుగబడిన ప్రశ్నలకన్నిటికిని సమాధానమిచ్చుచు ఇప్పుడు నాభా మహారాజా గారికి ఇతరవిధములవచ్చుచున్న ఆదాయమునుండి భరణము అవసరమనియు, ఇప్పట్లో అమహారాజును వదలిపెట్టువిషయము ఆలోచింపబడుటలేదనియు చెప్పిరి.

సుభాష్‌బోసుగారిపై నిర్బంధము

సుభాష్ చంద్రబోసుగారు ఎక్కడికంటె అక్కడికిపోవుటకు పాస్‌పోర్టు ఇవ్వవలసినదని కొన్నిప్రశ్నలు ఒత్తిడిచేసినవి. ఇప్పుడు బోసుగారు ఇంగ్లాండునకుపోవుటకు అనుమతింపుట లేదు. అవిషయము ఇండియామంత్రి యిష్టమనియు, అవిషయమై ఇండియాప్రభుత్వమువారు ఇండియామంత్రికి సూచనచేయుటకైనను ఇష్టపడుటలేదనియు ప్రభుత్వసభ్యుడు సమాధానమిచ్చెను.

సివిల్ సర్వెంట్ల జీతాలమార్పు

సివిల్ సర్వెంట్లయొక్కయు, పోలీసు అధికారులయొక్కయు జీతాలలో క్రొత్తరాజ్యాంగము క్రింద మార్పులు చేయువిషయమై ప్రభుత్వమువారు ఆలోచించగలరని హెగ్ (?) గారు తెల్పిరి.

మరికొన్ని ప్రశ్నలు అడుగబడెను గాని, వాటినిగూర్చి ముఖ్యముగా వినవలసినవి మనకంత లేదు.

క్రిమినలీ సవరణ చట్టపురద్దుచట్టము

బి. దాసుగారు ౧౯౩౨ సం॥పు క్రిమినల్ లా అమెండ్మెంట్ ఆక్టును రద్దుచేయవలసినదను బిల్లు శాసనము నుప్రతిపాదించిరి. ఇంతకుపూర్వము పలుసారులు అసెంబ్లీసమావేశములలో ఈబిల్లునుగూర్చి చర్చలు జరిగియుండెను, కాని ప్రభుత్వేతరపక్షములందు గైరుహాజరీలు అధికముగానుండుట చే, వెంటనేడిస్టిక్టుపోలిసుకొన్నచో బిల్లునకు ... భయముచే, అపక్షమువారు బిల్లును ఓటుకు పెట్టనుండ మధ్యలోకాలము గడుపుచుండిరి. వారల ఉద్యోగమైనను ఓట్లు తీసికొనునట్లు నిర్బంధము చేయుటకై ప్రభుత్వసభ్యులు తలపెట్టియుండిరి. శ్రీప్రకాశగారి ఉపన్యాసానంతరము ప్రభుత్వపక్ష నాయకుడు ఉపన్యాసములను చాలించవలెనని కోరిరి. దానికి ప్రతికూలపక్షమువారు ఆక్షేపణ తెల్పిరి. అధ్యక్షుడు ప్రభుత్వపక్షముతో ఏకీభవించి అపనస్యను ఓటుకుపెట్టెను. ౬౦ ఓట్లు ప్రభుత్వవాదానికి ప్రతికూలముగను, ౫౫ ఓట్లు అనుకూలముగానువచ్చెను. ప్రభుత్వేతరపక్షములందు తోషించి, మరలఉపన్యాసములు పూర్తిగాకముందే సభచాలించబడెను. ప్రభుత్వమువారు ఓడినందుకు చింతపడిరి.

ఉపన్యాస సందర్భములో శ్రీప్రకాశగారు బిల్లును సమర్థించుచు, సామాన్యశాసనము చేయలేకపోయిన గొప్ప లాభమును క్రిమినల్ లా అమెండ్మెంటు చట్టము ప్రభుత్వమువారికి చేవియుండలేదనియు, అచట్టము చేయబడినతర్వాత ౫౦౦ (?) ... నేరములు రిపోర్టుచేయబడియుండెననియు చెప్పిరి. ప్రభుత్వమువారికి లాభము లేదుకాని ప్రజలకు నష్టమని చెప్పెను. చు శాసనము చెప్పకే కొందరివిద్యార్థులు నగరంలో ఏండ్లలో ౧౦౦౦ మందివారలు పోరాడ చేయ ..టయు, దానివిద్యార్థులు నెలలకొలది జైళ్లలో పడియుండవలసి వచ్చుటయు జరిగెననియు, ఇంతేగాక నేరాలలో అభియుక్తులైనవారి చికిత్సయుండకపోవుటయు, ఈచట్టమువలన విద్యార్థులు నిర్బంధములో నేలుటయు ఇంతేకాదు దేశదౌర్భాగ్యము కొంచెము అనియు శ్రీప్రకాశగారు చెప్పిరి.

ప్రభుత్వపక్షవాదమును సర్ మహమ్మదు యాకూబుగారు సూచించుచు దేశములో రష్యావారి బోల్షెవిజము అధికంగా ప్రచారమగుచున్నదనియు, ఇపుడు రద్దుచేయదలచబడిన చట్టము బోల్షెవిజమునకేగాక కమ్యూనిజమునకును, విప్లవోద్యమమునకును పెద్దకట్టగా నుండగలదనియు చెప్పిరి. హోంమెంబరు ఈవాదమునకు తలయూపిరి.

ఆంధ్రులకు
౧౦ అక్షల [illegible]
రాష్ట్రాంధ్రుల అధిక [illegible]
[illegible]

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA
HYDERABAD-DECCAN
The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper
for H E H The Nizam's Dominions

వర్తకులకు
నిజాం రాష్ట్రమం దంతటను
జిల్లాలలోని ఆంధ్రుల
లో మీ వ్యాపారవృద్ధికి
సాధనము? గోలకొండ
పత్రికలో ప్రకటనము

Vol. 10. | Thursday 27—2—1936 | No. 81

అసెంబ్లీ ముచ్చట్లు

భారతశాసనసభలో మొదటిశాఖయగు అసెంబ్లీయొక్క ఒక్కడేటుసమావేశము (ఈసమావేశము ప్రధానముగా ఇండియా ప్రభుత్వమువారి క్రొత్త సంవత్సరమున కవసరమగు ఖర్చులను మంజూరుచేయించుకొనుటకేర్పాటైనది కొబట్టి అవిధముగ [illegible] ముఖ్యమైనది) ఈఫిబ్రవరి 3 వ తేదీనాడు ఢిల్లీలో ప్రారంభమయ్యెను అసెంబ్లీసభ్యులకు దేశమునకు సంబంధించిన ముఖ్యవిషయములలో నిజముకనుగొనుటకై ప్రభుత్వపక్షమున సభ్యులుగనున్నవారిని ప్రశ్నలువేయు హక్కుకలదు ప్రశ్నలకు సమాధానము తృప్తికరమైనది అభించనిచో, సభ్యులు తమఅభిప్రాయమును వెల్లడించుటకు అడ్జర్నమెంటు ప్రతిపాదనము వెల్లడిచేయుటకును అవకాశముగలదు ఈఅడ్జర్నమెంటు ప్రతిపాదనములు ప్రభుత్వమువారికి తిలవరపుగా భావింపబడును కావున సాధారణముగా ప్రభుత్వసభ్యులు అట్టిప్రతిపాదనలను చర్చకైన రాకుండ ఓడింపజేయుటకు అనేకవిధముల ప్రయత్నించుచుందురు ఈఅడ్జర్నమెంటు ప్రతిపాదనము ముందుగావేయబడిన ప్రశ్నలపైననే ఆధారపడియుండవలసిన నియమములేదు ప్రజలందరికిని అతిముఖ్యమైనఒకవిషయముపట్లప్రభుత్వమందు విశ్వాసములేకయుండి ఆవిషయము అత్యవసరముగ చర్చించవలెనని కలదు. అట్టిచో ఆవిషయముపై అడ్జర్నమెంటు ప్రతిపాదనచేయవచ్చును ఫిబ్రవరి 3 తేదినాటికీ విధముగ ప్రతిపాదించదలచి అసెంబ్లీకార్యాలయమునకు తెలుపబడియుండిన అడ్జర్నమెంటులసంఖ్య [illegible] వరకువచ్చియుండెను ప్రశ్నలసంఖ్య [illegible] మించియుండెను కొంగ్రెసు పక్షమువారిపల్లలాలు ఈసమావేశములో ప్రభుత్వమునకును అట్టిఅడ్జర్నమెంటుప్రతిపాదనలకును, ప్రశ్నలకును అధికభాగముమనకు కొరతయైన [illegible] సభ్యులకును తీక్షణవాదము [illegible] అని అనుమానముంచెను కనిపెట్టుకొనియుండవలెను సమావేశము ప్రారంభమయ్యెను

మొదటిరోజు [illegible] మంది సభ్యులు ప్రమాణము చేసిరి మరియొక క్రొత్తగా చేర్చుకొనబడిన క్రొత్తసభ్యుల తర్వాత జస్టిసుపార్టీ నాయకుడైనసామెను క్రొత్తప్రెసిడెంటుగారి మీద విశ్వాసముయు తెలుపు ఒకతీర్మానమును మెంబరు[illegible] ప్రతిపాదించెను వారు ప్రతిపక్షములు [illegible] అభిప్రాయమును [illegible] తెల్పిరి [illegible] శ్రీ శ్రీ [illegible] గారికి [illegible] తెల్పుచు [illegible] కాంగ్రెసువారికి అత్యంత [illegible] క్రొత్తపక్షముకు [illegible] ప్రకటించి [illegible] సమాధానము లభించినను [illegible] ప్రభుత్వమున [illegible] అభిప్రాయమును ఆలోచించి [illegible] తీర్మానము [illegible] ప్రభుత్వమువారు [illegible] తీర్మానములో [illegible] [illegible] చెప్పిరి

మరియొక [illegible] అయ్యెను [illegible] తీర్మానము [illegible] ఆమోదింపవలెనని అడ్జ[illegible]

ఉండుటకొరకగా ఆర్థిక ప్రశ్నలను ఆమోదించుబడెను విషాదసూచకముగా మరియేకార్యక్రమము గాని సాగించక సభవారు అయిదుగంటలకు [illegible] వాయిదావేయబడెను

4 వ తేదీ

ఈనాటి కార్యక్రమమందు ప్రభుత్వేతర తీర్మానముల కొరకు ప్రధానమైయుండెను జనులు చూచుటకై వేసియుండు గ్యాలరీలు కాళీగనుండెను మరియొకసభ్యుడు చేర్చుకొనబడెను

ప్రశ్నలు — మామూలుగా ప్రశ్నలకాలము గడచిపోయెను మాక [illegible] దుమూసాయకుడు జపానువారి "మెన్ను" అను నాన్యాయమునకును మారకములో విశేషమార్పులు లేనందున ఇండియా జపాను లేర్పరచుకొనిన వ్యాపారపు ఒడంబడికలో మార్పుచేయవలసిన అవసరములేదనియు వేరేసంతకము వేయపనిలేదని ఒకరి ప్రశ్నకు వాణిజ్యసభ్యుడు సమాధానమిచ్చెను

బ్రిటిష్ఇండియా ఇంజనుకు కట్టినబండి

ప్రభుత్వము [illegible] మునిసిపాలిటీలకును ఇతర స్థానిక స్వపరిపాలన సంస్థలకును వారలకు కావలసిన సరకులన్నిటిని బ్రిటిషుసామ్రాజ్యమునకు సంబంధించిన దేశములోనే తెప్పించుకొనవలెను ఒకపత్రమును పంపియుండిరి దానివిషయమై ఒకసభ్యుడుముగా వాణిజ్యసభ్యుడు [illegible] ఇంగ్లండు పార్లమెంటులో అక్కడి ప్రభుత్వ వాణిజ్యసభ్యుడు బ్రిటిషు వారి వ్యాపారమునకు చాలకష్టకాలముగ నున్నదనియు దీనినాపుకొనుటకు డొమినియలును, ఇండియాదేశములు తోడ్పడవలెననియు [illegible] [illegible] కోవలసియుండునో అవి [illegible] వాణిజ్యవ్యాయము కనుగొనబడున [illegible] తగవ సారముగా ఇండియా ప్రభుత్వముకు తెలిపెను దానినిబట్టి పైసమావిరుద్ధముగా పత్రము పంపవేయుడెను, పై సూచించి, ఇండియా ఈవిధముగా [illegible] కొనవలయునను ఒడంబడికలు ఇండియాకల్పించుకొనవలెను [illegible] వాణిజ్యసభ్యుడు 'ఇంకేమిలాభము కోరలేను? వా [illegible] వ్యాపారములో ఇతరకారణము ఎంతఆవసరమో ఇండియాకు అంతకు ఎక్కువున్నది' అని అనిరి

సెంట్రలు శాసనసభవర్గం

ఇతరశాసనసభల ప్రతినిధుల సంఘమువారు [illegible] జనరల్ నాడు పూర్తి చేసినదియు [illegible] ఫలితముగా ప్రభుత్వము వారు మొందించియున్న శాసనము [illegible] మైన దనియు, ఆమార్పు [illegible] ఇరిసమావేశము [illegible] సెలెక్టు [illegible] అగాసులలో [illegible] అదనమైన [illegible] కంపెనీలకొనవ [illegible], అదిపూర్తియగు వరకు [illegible] శాసనములో మార్పుచెంటకు ఆవసరములేదనిరి

సంస్థానములకు సేనలసహాయము

సతిరమూర్తిగారిప్రశ్నకు లేవదీసిరి దీనికిమూలమేమనగా కొన్దికాలముక్రింద లోహారుసంస్థానములో అల్లరులు జరిగియుండెనుగదా ఆ సందర్భమున ఆసంస్థాన ప్రభువు నవాబుగారు కోరగా బ్రిటిషు సేనలు [illegible] కి పంపబడెనట ఆ విషయమై వ్యవసాయకులపై తుపాకులుకాల్చెనట వ్యవసాయకులపై తుపాకులు కాల్చుటకా ఈసేనలని ఆక్షేపణ కాని అయాజేపణను వేరుగాచేయక ఇండియాప్రభుత్వమువారు సంస్థానములకు సేనలను పంపువిషయములో నిబంధనలుగాని పరతులుగాని ఏవైనగలవాయని సభ్యులడిగిరి ప్రభుత్వసభ్యుడు అట్టినిబంధనలేమియు లేవనియు, సంస్థానముల దర్బారులుకోరినచో అకోరికకు అసంస్థానములందుండు ఇండియాప్రభుత్వ రాజకీయాధికారులు [illegible], సేనలుపంపబడునవియు, దానికగుఖర్చులు సంస్థానములేభరించునవియు చెప్పెను

సంస్థానములు కడ రేసెను

మరియొకరిప్రశ్నకు ప్రభుత్వసభ్యుడే సమాధానమిచ్చుచు ఏపరకులపై సంస్థానములు ఫెడరేషనులో చేరగ్గునో ఆవిషయమైఇండియా ప్రభుత్వమువారు సంస్థానములతో వింకను సంప్రదించుటకు ప్రారంభించలేదనియు దానికంటె ముందు పరిష్కరింపవలసిన విషయములున్నవనియు చెప్పిరి

మరియొక [illegible] ప్రశ్నకు సమాధానముగా తెలిపిన విషయమేమనగా ఇండియా ప్రభుత్వమువారు మంగళగిరి [illegible] జపానుల [illegible] [illegible] కోరియుండిరట [illegible] ప్రభుత్వముల నుండి [illegible] వచ్చినదట అయితే ఇప్పుడు ఈ విషయమై ప్రభుత్వమువారేమియు శాసనము చేయదలచుటలేదు తమ సెంట్రల్ లావ్ [illegible] లో [illegible] పరీక్ష చేయించుటమాత్రము జరిపెదరట దీనికగు ఖర్చులను ఈ సారి బడ్జెటులో చేర్చెదరట

ఆదాయము సుంకములు సముద్రతీరములు గల సంస్థానములతో సుంకముల విషయమై ఒడంబడికలు పరిష్కారము [illegible] ఈ అంశములలో మార్పులు చేయువిషయమై సత్యమూర్తి ప్రశ్నించగా ఆర్థిక సభ్యుడు ఇప్పుడు అవిషయమై ఏమియు చెప్పజాలననిరి

మరి [illegible] ప్రశ్నలడగబడిన తర్వాత అధ్యక్షులవారు ఒక అడ్జర్నమెంటు ప్రతిపాదనను [illegible] గారు అనుమతించినట్లు తెలియచేసిరి ఇదివరలో బెంగాలులో కొందరు పెనికులు ప్రజలపై దౌర్జన్యముచేసియుండిన సందర్భమునకు సరిపడు [illegible] యుండెనుగదా తర్వాత కొందరు పెనికులపై [illegible] చర్చకొనుటు జరిగియుండ [illegible] న్యాయస్థానచర్యలో [illegible] నికులపైకేసము

రజుపై యుండుట సాధారణముగా గాని, ఒక సెంట్రల్ సభ్యుడు ఇండియా ప్రభుత్వమువారి సేనలలో పెంపుదలదిని ఎక్కువైనదని ప్రభుత్వమందు అవిశ్వాసము ప్రకటించు నుద్దేశ్యముతో అడ్జర్నమెంటు ప్రతిపాదనకు నోటిసిచ్చినట్టి [illegible] పాపన వల్ల ప్రజా క్షేమమునకు [illegible] మని శాస్త్రియగారు అనిరి

ఇరాకులో భారతీయులు

తర్వాత ఇరాకులో భారతీయులకు కలుగజేయబడుచున్న కష్టములను గురించిన ఒక అడ్జర్నమెంటును ఏ సి దత్తుగారు ప్రతిపాదించబోయిరి సంబంధముగూర్చిన విషయముగను అట్టి విషయమును చర్చించుటకు అసెంబ్లీవారి కధికారము లేదు గనుకను దానిని చర్చించుట కనుమతి నొసగరాదని ప్రభుత్వసభ్యుడు మెట్కాఫ్ గారు అభ్యంతరమును, ఒక [illegible] అనుమతి నొసగనను తనకు చింత లేదని యు ఏలనన ఆక్షేపణను బుజువుచేయుటకు ఆదనినంత వరకు వచ్చుగారివద్దలేదనియు చెప్పిరి అధ్యక్షులవారు తమ నిర్ణయమును ప్రకటించుచు విదేశములలోనుండు భారతీయులను గూర్చి మాత్రము చర్చించుటకు అసెంబ్లీ కధికారముగలదని కాని దర్పుగారికే ముందుగ సవాదము నిల్పుకొనుటకు తగిన సరకులేక ఆ అడ్జర్నమెంటు ప్రతిపాదనను మానుకొనిరి

సుకొందరు సభ్యు లుపన్యసించినతర్వాత తీర్మానము ఓటుకుపెట్టబడెను ప్రభుత్వమువారు ప్రతిఘటించిరేను తీర్మానము అధికసంఖ్యాకులచే నామోదించబడెను

జాయింట్ స్టాండింగ్ ఆర్మీకమిటీ

[illegible] గారు [illegible] సింగ్ నాయకత్వము క్రింద ఒక తీర్మానమును ప్రతిపాదించిరి భారతదేశముయొక్క రక్షణకు సంబంధించినఅన్ని విషయములలోను ఇండియాప్రభుత్వమువారికి సలహానిచ్చుటకై అసెంబ్లీనుండియు స్టేట్ కౌన్సిల్ నుండియు కొందరుసభ్యులను చేర్చి ఒక స్థాయిసంఘమును సేర్పరచవలెనని సదరుతీర్మానమున [illegible] శాస్త్రిగారిని కోరుచున్నది ఈకమిటీలో [illegible] [illegible] (౧) యున్నందున నికకాళలలో భారతీయాధికారులసంఖ్యను వృద్ధిచేయను పోవుటకు బ్రిటిషుప్రభుత్వమువారు అంగీకరించి యున్నారనియు ఇప్పుడు ఇండియాప్రభుత్వమువారు ఆయుద్దేశమునకు తోడ్పడుటకై ఆరంభించుచున్న విధానము ఆక్షేపణీయమైయున్నదనియు ఈపెద్దసభలోపెట్టిన దలచుకొను ఈవిషయములో తగుసలహాలనొసంగగలనియు, (౨) శాసనసభ సమావేశములో నుండనపుడు ఇండియాప్రభుత్వమువారు సేనలను ఏదైనచెట్టగాని పరుపుటలచినచో ముందుగానీ కమిటీకి తెలిపి మంజూరుపొందవచ్చుననియు ఈకమిటీచే సైనికశాఖవారికి ఆటంకము కల్పించుట తనయుద్దేశ్యము కాదనియు ఇతరదేశములలో ఇట్టిఏర్పాటులేదనుచో ఇతరదేశములలో నిట్టిపరిస్థితులు లేవనియు చెప్పిరి మంగళగిరి తరువాత సభలో తర్వాత ఈ సనాతనగారు [illegible] చేసిన విషయములు గమనించగలవి ఇప్పుడు [illegible] సేనలకై కావలసిన సామానులకొరకై ఇష్టముగచ్చిన కంట్రాక్టర్లతో కంట్రాక్టులు చేసికొనుచు, దేశప్రభుత్వమున కొల్లకాలది [illegible] లాభాలు చేయు [illegible] చూడుడు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy.